

శ్రీ రాజరాజేశ్వరి వారి
తల్లిప్రేమ
THALLI PREMA
Distributors - SARASWATHI TALKIES Ltd.



## ★ తారాగణం ★

పి. యస్. ఆర్. ఆంజనేయులు కృష్ణారావు
ఆరణి సత్యనారాయణ .... మాధవరావు
పులిపాటి వెంకటేశ్వర్లు ... శంకరరావు
కె. రఘురామయ్య ... రాజగురువు
బండ రాముడు .... గణపతి
పి. సుబ్బారాయ చౌదరి .... గోవిందరావు
పి. సీతారామయ్య .... కేశవరావు
పి. రామరాయణం .... జమీందార్
బి. కృష్ణారావు ... డాక్టరు
జె. కృష్ణారావు ... వెంకట్రావు
కొవ్వలి లక్ష్మీనరసింహారావు సుందరరావు
లింగం సుబ్బారావు }
జె. వీరవెంకయ్య } .... దొంగలు
మాస్టర్ హరనాథ్ }
,, మోహనరావు } ... కుమార్
పి. కన్నాంబ ... శాంత
ఎ. హేమలతాదేవి ... కమల
ఎ. శేషమాంబ .... దుర్గాబాయి
యం. ఋష్యేంద్రమణి ... సుగుణ
పి. వెంకటగిరి ... మధురం
జె. గంగారత్నం ... అన్నపూర్ణ
జి. కామాక్షమ్మ .... జానకి

# కథా సంగ్రహము

"అమృతానికి, హాలాహలానికి కూడా—
స్త్రీ హృదయం విహారభూమి"

ప్రేమమూర్తి అయినంత లాయరు కృష్ణారావుకు మొదటి భార్య ఆయింటికామె ఉత్తమగృహిణే. అయినప్పటికీ గొడ్రాలయిన కారణంవల్ల, పూర్వాచార పరాయణురాలు, పంతగొంటి అయిన ఆడపడుచు దుర్గాబాయి కాయిల్లాలు కంటకప్రాయురాలయినది.

కృష్ణారావు అప్పగారి మాటకు అడుగుదాటని అమాయకుడు, అందువల్ల, ఆస్తిపరురాలన్న అహంభావంతో, దుర్గాబాయి శాంతను నానాహింసలు పెడుతూ, ప్రశాంతంగా ఉన్న ఆసంసారములో తుపాను చెలరేగించి, సంతానం కోసమని తమ్ముడికి రెండోపెళ్ళి చేయటానికి ప్రయత్నాలు సాగించింది.

దుర్గాబాయికి దగ్గర బంధువయిన శంకర్రావుకూడా అటువంటి అవకాశం కోసమే కనిపెట్టుకొన్నూర్చున్నాడు. తనవేశ్యకోసమూ, వ్యసనాలకోసమూ, దుర్గాబాయి దగ్గర వెయ్యిరూపాయలు లంచంగొట్టి తనచెల్లెలయిన కమలను కృష్ణారావుకిచ్చి పెండ్లిచెయ్యటానికి తల్లిదండ్రులను కమలను కూడా ఒప్పిస్తాడు.

ఐతే తాను ద్వితీయవివాహము చేసుకొని, శాంతను ద్రోహం చెయ్యటానికి కృష్ణారావు హృదయం అంగీకరించదు అందువల్ల అతడు అప్పగారి కోరికను నిరాకరించాడు. 'పుత్రులు లేనివారికి పున్నామనరకం' అన్న పెద్దలవాక్యాన్ని మనసులో వుంచుకొన్న శాంత, బిడ్డలు లేకుండా అంతటితో అంతరించి పోతూన్నన్న భర్త వంశాన్ని నిలపెట్టడంకోసం భర్తను బలవంతంచేసి ద్వితీయ వివాహానికి అంగీకరింపజేస్తుంది. తన పవిత్ర ప్రేమస్థలాన్ని కమలకు సమర్పించి, వారి ఆనందాన్నే తనఆనందంగా ఎంచుకొని మురిసిపోతూ ఉంటుందా త్యాగమూర్తి అయిన శాంత. విద్యావతిననే గర్వంకొద్ది, కిందుమీదులు గానక తెగిపోయిన గాలిపటంలాగున యిష్టమొచ్చినట్లు సంచరించే స్వేచ్ఛాప్రవర్తిని కమల.

ఎప్పటికీ ఆమె దగ్గర బంధువయిన కారణంవల్ల, దుర్గాబాయి కమలను తలమీద కెక్కించుకుంది. ఆమెమాటలు విని, అమాయకపు శాంతను పెట్టరాని బాధలుపెట్టి అనరాని మాటలు అని హింసించింది. క్షమావతి అయిన శాంత, శాంతి అహింసా సూత్రముల మీదనే తన జీవితరథాన్ని నడుపుకొంటూ ఆదర్శమహిళా కార్యాన్ని నెరవేరుస్తుంది.

కమలకు సహజమయిన సవతిమాత్సర్యం నానాటికి వృద్ధిపొందు తూనేవుంది. నిత్యమూ పేచీలు-నిముషనిమిషానికి గందరగోళ . కృష్ణా రావా యిద్దరి భార్యలమధ్య ద్వంద జీవితాన్ని నరకతుల్యంగా అను భవిస్తున్నాడు.

నోచిన నోములకు ఫలితంగా, కొంతకాలానికి శాంతగర్భం ఫలించింది. ఆమె గర్భవతి అయినది మొదలు కమలదుర్గాబాయిల మత్సరం మరింత ఎక్కువయింది ఆ ఉత్తమయిల్లాలి నింట్లోనుంచి తరిమేసేవరకు ఆయిద్దరి హృదయాలకు శాంతి కలుగలేదు. కుమార్తెను చూచిపోదా మనివచ్చిన మాధవరావుతో శాంతను యింట్లోనుంచి వెళ్ళగొట్టారు అప్పగారిమీద వుండే అభిమానంచేత కృష్ణారావు ఎటూ చెప్పలేక శాంతకు జరిగిన అన్యాయాలకు తనలోతానే కుమిలికుమిలి యేడ్చాడు.

అంధుడైన మాధవరావు కుమార్తెయైన శాంతను తనయింటనే వుంచుకుంటూ ఆమెకు పుత్రసంతానం కలుగగా ఆనందపరవశుడైనాడు ఈ శుభవార్త కృష్ణారావుకుకూడా తెలియజేయబడింది పుత్రోదయంవల్ల, తనజన్మ ధన్యత పొందిందని, శాంత మురిసిపోతూ ఉండగా, యింతలో అత్తవారియింటిదగ్గరనుంచి శాంతశాశ్వతంగా తండ్రిగారింటి దగ్గర వుండిపోవలసినదిగా పిడుగువంటివార్త వచ్చిపడుతుంది.

అయినప్పటికీ, భర్త తన్ను నిరాకరించడనే ధైర్యంకొద్దీ శాంత తనబిడ్డతోను తండ్రితోను అత్తవారింటికి ప్రయాణమై వెళుతుంది. ఆమెకక్కడ భర్త దర్శనభాగ్యమైనా కలుగలేదు. కమలప్రోద్బలంతో దుర్గాబాయి శాంతను బయటకుగెంటి, తలుపులు మూసుకుంటుంది. ఒక వైపున అవమానం ఇంకొక వైపున దుఃఖము, మరియొక వైపున నిరాశ వీటినన్నింటిని భరించలేక ఆయిల్లాలు భర్తగృహప్రాంగణంలోనే తనప్రక్కడు ప్రాణాలను విడిచిపెట్టాలని చూస్తుంది. కానిఆక్షణంలో

బిడ్డముఖం చూచుకొన్న ఆతల్లిప్రేమ శాంతప్రయత్నాన్ని వారిస్తుంది. వెంటనే తండ్రిగారితో మరలిపోతుంది.

భర్తృవియోగము దిక్కులేనిస్థితికితోడు దరిద్రబాధ, బిడ్డకు జబ్బు మొదలయిన దారుణపరిస్థితులలో సయితము భర్తృతిరస్కృతి యైన శాంత ఇంకా బ్రతికివుండటానికి కారణం? తల్లిప్రేమ

ఆతల్లిప్రేమయే ఆమెకు బ్రతుకుమీద ఆశపుట్టించింది. కష్టాలను సహించుకో గలిగేటట్టుచేసింది. ఆతల్లి తనబిడ్డకొరకింకా బ్రతికి దల్చుకుంది.

అప్పుడిక కృష్ణారావుగారింటిలో కమలదే నిరంకుశ ప్రభుత్వం భర్తమాటన్నా లక్ష్యంలేదు. ఆడబడుచు మాటన్నా లెక్కలేదు తనునాగరికురాలనని చెప్పుకొనిగర్వించే కమలకు శాంతనిక నెన్నడూ తనయింటికి రానీయనని, అమాయకుడైన కృష్ణారావుచేత వాగ్దానం. చేయించుకొని, ఆమె యింటిలో ఆడహిట్లరులాగా విజృంభించింది.

కృష్ణారావు గుమాస్తా అయిన గణపతి, శాంతకు ప్రాణస్నేహితురాలయిన సుగుణ ఆకుటుంబపరిస్థితుల నెక్కువ విచారిస్తుండేవారు.

ఒకనాడు సుగుణయింటికి పేరంటానికి పోయిన కమల అక్కడికే మాధవరావుతో వచ్చిన శాంతకొడుకును చూచి మరింతఅసూయపడుతుంది. వెంటనే ఇంటికిపోయి ఆబిడ్డను హత్య చేయించవలసినదిగా దుర్మార్గుడైన శంకర్రావును హెచ్చరిస్తుంది.

డబ్బుకాశపడ్డ శంకర్రావు ఆకార్యానికి తన అనుచరులను పురమాయిస్తాడు. వారదవిధంగా శాంతబిడ్డ నపహరించుకొనిపోయి చంపడానికి మనస్కరించక ఆబిడ్డనొక డొంకలో పారేసి పారిపోతారు. ఆచేరువగ్రామంలోని ఒకజమీందారుగారి గురువు తన మామూలు అలవాటుప్రకారం నదికిపోయి స్నానసంధ్యాదులు ముగించుకొని వస్తూవుండగా బిడ్డకనుపిస్తాడు. ఆతడాశ్చర్యంతో ఆబిడ్డ నెత్తుకొని తన జమీందారు గారింటికి తీసుకొస్తాడు. జమిందారు బిడ్డలు లేని కారణంవల్ల భగవంతుడిచే ప్రసాదించబడిన ఆబిడ్డను గల్లారుముద్దుగా పెంచుతూ వుంటారు.

దానితో శాంతయొక్క తల్లిప్రేమ భగ్నమై పోయింది. బిడ్డవియోగాని కా తల్లిహృదయ మెంతగా క్షోభించిందో ఎవరికి తెలుసు? ఆమె ఏకాకిగ బయలుదేరి తనబిడ్డకొరకు ప్రతిచోటూ వెదకుతుంది-ప్రతి హృదయాన్ని పలుకరిస్తుంది.

నిరాశ! ప్రపంచమంతా నిరాశతోనే నిండివున్నట్లుగా భగ్నమైయున్న ఆతల్లిప్రేమకు గోచరమవుతుంది. అయినప్పటికి ఆమె అన్వేషణమును మానలేదు.

జమిందారు తనఎస్టేటుదావాలసందర్భంలో లాయరు కృష్ణారావు యింటికి తరుచు వస్తూపోతూండడం కలదు. ఒకప్పుడు ఆతనితో వచ్చిన శాంత బిడ్డను చూచి కమల గుర్తుపడుతుంది. తన ప్రయత్నమంతా భగ్నమైపోయినందుకు విచారించి తిరిగి శంకర్రావును రావించి ఆబిడ్డ నీసారయినా హత్య చేయకపోతే తన మనస్సుకు శాంతి లేదని చెబుతుంది. డబ్బుకోసమెటువంటి పనినయినా చేయసంకల్పించే శంకర్రావు ఈసారి హత్యాకార్యాన్ని తానే స్వయంగా వహించి సాధించడానికి ప్రతిజ్ఞ జేస్తాడు.

కల్లాకపటా లెరుగని శాంతయొక్క తల్లిప్రేమ తన జీవిత పరమావధిని చేరుకుంటుందా? సవతి మాత్సర్యంతో కుమిలిపోయిన కమల గతి యేమవుతుంది? ప్రేమకు ద్వేషానికి జరుగబోయే ఆప్రబల సంగ్రామంలో విజయ మెవరిది?

తరువాయి వెండితెరమీద చూడాలి.



# పాటలు

---

## 1. శాంత

పాహి సర్వలోకాధారా ॥పాహి॥
భక్తవత్సలా - భవదూరా
పాహి సత్యదేవా - వరదా ।
పాహిచక్రధారి - హే - శౌర్రీ ॥పాహి॥
పావనాత్మ మాపై - దయరాదా?
భారమెల్ల నీదేకదా?
వరములొసగి మమ్మున్ - కృపగనుమా ॥పాహి॥

## 2. శాంత - కృష్ణారావు

శాంత : ప్రేమనిధానము - ప్రపంచ మహాహా
ప్రేమ దివ్యసుఖదామంబహా
ప్రేమ నవ్యరుచి పానీయమహా
ప్రేమకన్న ప్రియబంధుల్ గలరా ॥ప్రేమ॥
ప్రేమ సౌధమున నాడుచున్ పాడుచున్-హాయిగానుందుగా!
ప్రేమవీచికా డోలికామాలల నుయ్యేల లూగుదుగా
కృష్ణా :- ప్రేమసంధులన్ గ్రోలి గ్రోలి గ్రోలిపోదున్ గదా ఆహా

శాంత కృష్ణా

ప్రేమ గానములోనే - నాహా లీనమై పోదునుగా॥
ప్రేమ పూజలకై నామనసే పుష్పమును జేయుదునుగా!
శాంత : అహాహా ప్రేమ మహిమను తెలియగ తరమా
ప్రేమకన్నను భాగ్యము గలదా!
ప్రేమ సీమల భోగభాగ్యముల కొల్లగొందునుగా!

## ౩. శాంత

వ॥ త్రిజగన్నుత వరదాతా ।వందే।
అ॥ దీనపోషకా త్రిగుణతీతా ॥త్రి॥
చ॥ తరువతంసమా - దాస్యశరణ్య!
కరుణోపేతా - కలిసంఘాతా ॥త్రి॥

## ౪. భిక్షకుడు

పుత్రులు లేని సంసారం బది పున్నమనరకంబున కేరా!
భ్రమను జెందకురా - నీ బ్రతుకేమౌనో తెలుసుకోరా!
భారములన్ని స్వామివే యని భయరహితుడవై పోరా!
1. మాయాజాలం బీ ప్రపంచము - మమతనొందెద వేరా
హాయినిగూర్చే ధర్మంబేదో అవలంబింపవదేరా ॥భ్ర॥
2, భక్తి లేని, బ్రతుకెందుకురా - పాడిలేని, పశువెందుకురా।
బరువు చేటున కేరా!
భక్తిలేని బ్రతుకెందుకురా! బరువుచేటువ కేరా।
పుత్రులు లేని మురిపుమా
పుత్రులు లేని సంసారం బది, పున్నమనరకంబున కేరా।
పున్నమనరకంబున కేరా ॥భ్ర॥

## ౫. కృష్ణారావు

వెలవెలబాఱకు - భృంగకుమారా॥
కలువకన్నెను - గాంచుమా॥
పిలుచుచున్నది - ప్రేమించి నిన్నే ॥వెల॥
కమలమఱంబపు - కటువు తొలగగ
కలువ తేనియలు - కమ్మగ గ్రోలుము
కన్నె వలపేఱకు - వెన్నెలతోడై
మన్నించుటకే మధువకుమారా మరలిపోకుమురా!
వృథసేయకుమా - వెన్నెల రేయి వేడుకలను గనుమా!
ఈవెన్నెల స్థిరమా। వేగమె ప్రేయసి గనుమా ।వెల।

### 6. శాంత

జోజో నందబాలా - జోజో గోపీలోలా
సుకుమారా సుందరాకారా॥
నా చిన్నారితండ్రీ - ఆ నవ్వులేమిరా।
ననుగన్న తండ్రి నీవేరా।
నా పుణ్యరాశీ నిదురించరా॥
జోజోగోపీలోలా - జోజోగోపీలోలా
బూచివాడు - అందే పొంచినాడులే।
చూచిచూచి జోలెన్ వైచికొనునే।
పూతనను హరించిన - ముద్దులయ్యా।
ప్రొద్దుబోయె నింకను పవళించరా।
నిద్రలేచి - ప్రేతల నేలుకొనరా।
జోజోగోపీలోలా - జోజోగోపీలోలా॥

### 7. శాంత

జయతులసీ, మాతా । సకలభువనపూతా ॥జయ॥
నిన్ను మించిన - దైవము గలదే
నిన్ను నమ్మినన్ - కొరతలు గలదే ॥జయ॥
నిత్యము నిన్నే - కొలుతున్ గాదే।
నీకృప మాపై జిల్కగ రాదే।
భృత్యుల పాలిట-పెన్నిధానమా ॥జయ॥

### 8. భిక్షుకుడు

ఎందుకురా అడియాస ! అందరాని పండురా ॥ఎందు॥
ముందుగతి చూచుకోరా॥ ముఖ్యులున్నారనుకోరా॥
మోసమురాః ఇది వేసమురా । వినరా - కనరా - మనరా।

### 9. సుగుణ

ఎంతో ఆనందమా - ఆహా నాకీవేళా।
నాచిట్టి తండ్రి చిరంజీవి యౌచు మనగా
మాయిష్టదైవములను గొలుతునుగా
దృష్టికిన్, తిలకమున్, దీర్చగా ॥ఎంతో॥

అందుకొనుడిక - అమ్మలారా చందనతాంబూలములన్
ఆనందముగ మీరందరును - మానందను దీవింతురుగా
కులము వర్ధిల్లునుగా - మాకోర్కెనిండెనుగా ॥ఎంతో

## 10 రా జ గు రు వు

వాదము లాడకురా-జీవా ॥జీవా॥
వరదుని నీలో-కనరా జీవా!!
పరమసుఖము చే-కోరా జీవా॥
కుమతుల స్నేహము - బోవకురా
గురువచనము - మీరకురా।
శమమున్ - దమమున్ - సాధించుమురా ॥జీవా॥

## 11. రా జ గు రు వు

నావన్ వెదకరా నరుడా - మేలౌ
నరక జలధి తరింపగా నావన్ వెదకరా
భావములోనే పరమాత్ముని గని
భక్తి మీరగా - సేవలు జేసి
పరమయోగి పాదాబ్జ మహిమెరు ॥నావన్॥
కానివి పోనివి కర్మలు జేసి, కాలుని బారిని బడనేలా।
కరుణామయుడౌ - హరిని స్మరింపుచు
దురిత జాలము - ద్రుంచరా ॥నావన్॥

## 12. శా ం త

అయ్యో! నాజీవాధారా! ఎందుంటివి నాతండ్రి
ఏగతిన్ నినున్ వెదకుదురా। ఈవ్యథను నేనెటు లోర్తునయ్యో
నీకన్నన్ నాకింక ఎవరున్నారీభువిన్ । ఈజీవితమువృథాయికన్
నీ జాడ గనక అయ్యో॥ అయ్యో॥


జెమినీ వారి
తెలుగు